

తొలిరేయి గదిలో ఆమెకి మె గా తన గురించిన పూర్తి వివరాలను సౌమ్యంగా చెప్పాల నిశ్చయించుకుని..ఆమె రాగానే..''మీరు అదే నీవు..నీ ఓ విషయం చెబుదా మని..'' నోటమ్మట మాట రాలేద శ్రీపతికి!

అతనలా తడబడటం చూసి ఆమె నవ్వింది. ఆ నవ్వు చూసేసరికి శ్రీపతి మదిలో ఏవేవో జ్ఞాపకాల పొరలు విచ్చుకు న్నాయి. ఆమెను ఇదివరకే చూశ న్న సంగతి గుర్తొచ్చింది. పైగా పేరు విశాల. అంతే! ఒక్క రిగా ఆమె ఎవరో అతనికి అర్ధమై..ఆనందం పెల్లుబికి ల చేతులు పట్టుకుని వూపుతూ–

''నువ్వు..నువ్వు ఆనాటి వి లవే కదూ!'' అన్నాడు. అవునన్నట్లు ఆమె తలవూపి

''నేను మీకో విషయం చెప్పా మన పెళ్లిచూపుల రోజు నుండి అనుకుంటున్నా. నాకా కాశాన్ని మీరు ఇవ్వడం లేదు. ఎవరూ మీతో నన్ను మాట్లా నివ్వలేదు'' కాస్త బాధగా అన్నది.

''ఇంకా చెప్పేదేమిటి విశా! మన పెళ్ళి ఏనాడో స్వర్గంలో నిశ్చయమైపోయింది. పోతే నా టైమ్ బాగా లేక కొంచెం ఆలస్యం అయింది అంతే'' బావుకతతో అన్నాడు.

''అదికాదండి! ఆరోజు మీ పెళ్ళికి మా వాళ్ళు ఒప్పు కోకపోవడానికి, ఈసారి వొప్పుకోవ నికి ఓ కారణం ఉంది!''

''కారణమా? ఓహో! అప్పు మీ నాన్న నా కూతురికి ఇంతకంటే మంచి అల్లుడు రక్కపోడానని బడాయికి పోయాడు''

''అది కాదండి! ఇప్పుడు రూ నేనూ ఒకే నావలో ప్రయాణిస్తున్నాం!''

''అంటే?''

''అవునండి! మీకూ ఇదివర పెళ్ళయింది! నాకూ ఇది వరకే పెళ్ళయింది!''

''విశాలా! ఏమంటున్నావ్? నీకు ఇదివరకే పెళ్ళ ఉందా?''

''అవునండి! పెళ్ళయి ఏడాది గడవక ముందే ఆయన బస్సు ప్రమాదంలో చనిపోయారు! ఆయన పోయాక నేనూ చచ్చిపోదామని ఎన్నిసార్లో ప్రయత్నించాను కానీ కడుపుతీపితో ఆ పని చెయ్యలేకపోయాను. ఆ తర్వాత పుట్టిన పసికూనని ఒంటరిగా వదిలేసి వెళ్ళలేకపోయానండి!'' వెక్కిళ్ళు పెడుతూ విశాల రోదించింది.

శ్రీపతి నిర్ఘాంతపోయాడు. వాస్తవం జీర్ణించుకోవడానికి కాస్త సమయం పట్టింది. ఒక్కసారిగా తను అగాధంలోకి జారి పోయినట్లనిపించింది.

కోపంతో ఊగిపోతూ ''రాక్షసీ! నన్ను మోసం చేశావు!'' గట్టిగా అరిచాడు.

''లేదండి! మిమ్మల్ని మోసం చేద్దామన్న అభిప్రాయం ఏమాత్రం లేదండి! మీరంటే నాకు చాలా ప్రేమ! మీ నిజా యితీ అంటే మరింత గౌరవం! ఎట్టి పరిస్థితుల్లోనూ మీకీ విషయం పెళ్ళికి పూర్వమే తెలియాలని ఎంతో ప్రయత్నిం చాను..'' దుఃఖంతో విశాల రొప్పుతూ ఆగిపోయింది.

''అసలు దోషివి నువ్వు కాదు..మీ వాళ్ళే! అందరూ కలిసి మోసం చేశారు! ఏడీ ఆ అవధానెక్కడ..?'' కోపంతో ఊగిపోతూ తలుపు తెరిచాడు.

ముందు గదిలో ఉన్న అవధానిని చూసి ఉద్రేకాన్ని అణు చుకుంటూ

''నాకీ పెళ్ళి ఇష్టం లేదు! నేను వెళ్లిపోతున్నాను!'' చర చరా వెళ్ళబోయాడు.

అవధాని వెంటనే ''ఆగండి శ్రీపతిగారూ! నేను చెప్పింది విన్న తర్వాత మీకు వెళ్ళిపోవాలనిపిస్తే వెళ్ళండి!'' అరిచాడు.

శ్రీపతి వినిపించుకోక వెళ్ళబోయాడు. అవధాని చప్పున చెయ్యి పట్టుకుని ఆపాడు.

''శ్రీపతిగారూ! కాస్త శాంతించండి! దయచేసి నా మాట వినండి! ఇప్పుడు ఏం జరిగిందని అంతగా ఆగ్రహిస్తు న్నారు? ఒకనాడు అబద్ధపు పెళ్ళికి ఒప్పుకోని మీరే అబద్ధం చెప్పయినా సరే పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచనలోకి వచ్చారు. నేను దీన్ని తప్పు అనడం లేదు. మంచి విషయమని అంత కంటే సమర్ధించటం లేదు. అయితే ఒకటి నిజం. ఎప్పుడూ నిండు సంసారంలో చిచ్చు రగిలించకూడదు! అలాగే ఒక అబద్ధం రెండు కాపురాలను సరిదిద్దగలిగి ఉండాలి! ఇప్పుడు జరిగింది ఇదే! ఒకనాటి మీ సమస్యే విశాల సమస్య కూడా! ఆనాడు మీరున్న మానసిక స్థితిలో నేడు ఆమె ఉంది. పురుషుడయి ఉండి కూడా మీరు నిజం చెప్పి పెళ్లి చేసుకోలే కపోయారు. పైగా ఆమె స్త్రీ! అబద్ధం చెప్పి కాపురం చెయ్యటం ఆమెకి సుతరామూ ఇష్టం లేదు! మీ ఇద్దరిదీ స్వర్గంలో కుదిరిన లగ్నం! అందుకే ఒక దశాబ్దం దాటినా గట్టిగా నిలబడి మీ ఇద్దర్నీ ఒక్కటి చేసింది?''

లాలనగా మెత్తగా చెబుతున్న అవధాని మాటలను మంత్ర ముగ్ధుడై విన్న శ్రీపతి విశాలకేసి చూశాడు.

''అవునండి! జరిగినదంతా చెప్పి మీరు నిండు హృద యంతో ఆశీర్వదిస్తేనే, నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తేనే మీ జీవి తంలోకి ప్రవేశించాలని గట్టి నిర్ణయం తీసుకున్నాను! నన్ను నమ్మండి!'' ఆమె గుండెలోని తడి కళ్ళలో కనిపించింది. శ్రీప తికి! అతని మనసు కరిగింది! ఆప్యాయంగా ఆమెకేసి చూసి నవ్వాడు.

''రేపే పిల్లలిద్దర్నీ తీసుకొద్దాం'' అన్నాడు.

విశాల తడికళ్ళతో బదులుగా నవ్వింది!

★

**వారణాసి రామకృష్ణ**